వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 ఫిబ్రవరి 2024

# మైదుకూరు ఎమ్మార్వోగా నరేంద్రనాథ్‌రెడ్డి

**మైదుకూరు ఫిబ్రవరి 5, ప్రభాత వార్త**

మైదుకూరు నూతన తహశీల్దారుగా వై.నరేంద్రనాథ్ రెడ్డి సోమవారం బాద్యతలు తీసు కున్నారు. ఆయన కర్నూలు జిల్లా బేతంచర్ల తహశీల్దారుగా పని చేస్తూ బదిలీ పైన మైదుకూరు వచ్చారు. ఇక్కడ పని చేస్తూన్న తహశీల్దారు అనూరాధ చిత్తూరు జిల్లాకు వెళ్లారు. ప్రస్తూతం అసిస్టెంటు కలెక్టరు మౌర్య భరద్వాజ్ శిక్షణ నిమిత్తమై జిల్లా కలెక్టరు అనుమతుల మేరకు మైదుకూరు తహశీల్దారుగా విధులు నిర్వర్తి స్తున్నారు.



# నూతన తహశీల్దార్‌గా వెంకటలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

**ఖాజీపేట,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:**



ఖాజీపేట మండల శహశీల్దార్‌గా వెంకట లక్ష్మీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నంద్యాల జిల్లా అధోని నుండి ఆమే బదిలీపై ఖాజీపేటకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉదయ భారతి తిరుపతి జిల్లా వరదాయ పల్లెకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్ కు పుష్పగుచ్చాని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ పెనుగొండ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా

# సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు




**రాజంపేట ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, న్యూఢిల్లీ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు "పాన్ ఇండియా ప్రచారం - యువతను పునరుద్ధరించడం: జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించడం న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024'' మొదలగు అంశాలపై రాజంపేట సబ్ జైలు ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఖైదీలతో మాట్లాడడం జరిగి నది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము. ఈ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో రాజంపేట సబ్ జైల్ సూపర్నెంట్, పానెల్ న్యాయవాదులు, సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆదేశాలు మేరకు 05-2-2024 వ తేదీన నందలూరు, సిద్ధవటం కోర్టులను సందర్శించి 09-03-2024 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని రాజంపేట, నందలూరు, సిద్దవటం కోర్టుల న్యాయవాదులతో ఆయా కోర్టులలో మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నందలూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కోలార్ లత, సిద్ధవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాస కళ్యాణ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, బార్ ప్రెసిడెంటులు, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాదులు పాల్గొన్నారు. పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కేంద్ర పురుషుల కారాగారమును విజిట్ చేయడం జరిగినది.

"పాన్ ఇండియా ప్రచారం - యువతను పునరుద్ధరించడం: జైళ్లలో ఉన్న బాల నేరస్థులను గుర్తించడం న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024'' మొదలగు అంశాలను ఖైదీలతో మాట్లాడడం జరిగినది. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీహరి బాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మనోహర్, పురుషుల కేంద్ర కారాగార డిప్యూటీ సూపర్డెంట్, సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకాకుండా

# సమర్థవంతంగా నిర్వహించాలి

**మండలస్థాయి అధికారులు ఆదేశించిన కలెక్టర్ విజయ్ రామరాజు**




**కడప ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

రానున్న సాధారణ ఎన్నికను ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా.. విధులను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలు నుండి.. ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, నాడు-నేడు పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేసీ జి. గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై ఇతర ప్రాంతాల నుండి జిల్లాలోని వివిధ మండలాల్లో బాధ్యతలు చేపట్టిన అధికారులు.. బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో.. పోలింగ్ స్టేషన్ల వారీగా సమస్యలను క్లియర్ చేయాలని.. ఈ సమయంలో అయినా ఎన్నికల నిర్వహించేలా.. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయాలని.. ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వ హణలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా.. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను.. ఇప్పటికే మొదటి దశలో పూర్తి చేసి గృహ ప్రవేశాలు కూడా చేయడం జరిగిందని.. అదే స్ఫూర్తితో మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలన్నారు.

2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సంబంధించి నివేదికల వివరాలు, క్యాంపులో సర్జరీల పెండింగ్, ఈ కేవైసీ పెండింగ్ మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల అక్నాలడ్జ్మెంట్ డేటాపై సమీక్ష నిర్వహించారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు, ప్రయారిటీ బిల్డింగుల పెండెన్సీ, కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం అమలు, ఆడుదాం ఆంధ్ర పోటీల ఫలితాలు తదితర అంశాలపై సమీక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా.. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంబంధిత శాఖలను పటిష్టం చేసి.. క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు ఎంఎస్ఓలు, సిహెచ్ఓలు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, బదిలీపై జిల్లాకు వచ్చిన కొత్త తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సిహెచ్ వోలు, ఎంఎస్ వోలు, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండ

**అంధ, బధిర విద్యార్థులకు ల్యాబ్‌టాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**

**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**

అంధ, బధిర విద్యార్థులు లాప్‌టాప్‌లు సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో నందలి స్పందన నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఐదు మంది అంధ, బధిర విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 54,000 విలువతో మొత్తం రూ.2.70లక్షల విలువైన చదువుకోవడానికి ఉపయోగపడే సాఫ్ట్‌వేర్ కలిగిన లాప్ టాప్‌లను కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటుందని, విభిన్న ప్రతిభావంతులకు కూడా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు. లాప్‌టాప్‌లు పొందిన వారు పట్టుదలగా కృషితో బాగా చదువుకొని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క విద్యార్థిని పరిచయం చేసుకొని వారికి అమూల్యమైన సలహాలను అందజేశారు. తమకు ఉచితంగా లాప్‌టాప్‌లు అందజేసిన కలెక్టర్‌కు ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ జిల్లా సిరికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్‌వి కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.



# 9న అల్బెండోజోల్ మాత్రలు పంపిణీ

**అనుబంధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**



**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**

రాయచోటిలోని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఈనెల 9వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై అనుబంధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల గల పిల్లలు 40023 మంది ఉన్నారు. వీరందరికీ అల్బెన్‌డోజోల్ 400మీ.గ్రా మాత్రలు మిగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డీ వార్మింగ్ డేను ఈనెల 9వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాపతంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ జూనియర్ కళాశాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 9వ తేదీ తీసుకోని వారికి 16వ తేదీ మాప్ ఆప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు విజయవంతం కొరకు కన్వర్జెన్స్ సమావేశం వైద్య, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ, పురపాలక సంక్షేమ, పంచాయతీరాజ్, స్వచ్ఛంధ సేవా సంస్థలు, జూవినైల్ శాఖలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్క రించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొం డయ్య, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శివప్రతాప్, ఎన్‌డిడి కార్యక్రమ జిల్లా సమన్వయ కర్త ఇంతియాజ్, ప్రయివేటు పాఠశాలల సమన్వయకర్త శివయ్య, హెల్త్ ఎడ్యుకేషన్ మహ్మద్ రఫీ, డిఇఒ (ఆర్‌బిఎస్‌కె) నరసింహులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శశికళ, డిఇఒఎస్‌ఆర్ పురుషోత్తం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

**పంటనమోదు, ఈకేవైసీ నమోదుకు ఫిబ్రవరి 15 ఆఖరు**
ఏఓ మారెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి
2లో

**అదనపు ఎస్‌పి లోసారి సుధాకర్‌కు ఆత్మీయ సన్మానం**
2లో

## పేదల ఇళ్ల స్థలాలకై

# కలెక్టరేట్ ఎదుట ధర్నా

**- కలెక్టర్‌కు వినతి పత్రం**





**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులలైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని హంగూర్భాటంగా ప్రచారాలు చేస్తున్నారు తప్ప రాయచోటి మున్సిపాలిటి పరిధిలో దాదాపు 1200 మంది అన్ని రకాలుగా అర్హులైన నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్కరికి నివాస స్థలాలు గానీ, ఇళ్లు కానీ మంజూరు కాలేదన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఆచరణలో అమలు చేయలేదని వారు ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్లు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని ప్రచారాలు చేస్తున్నారు. తప్ప నిజమైన పేదలకు ఊర్లలో ఎందుకు స్థలం మంజూ రు చేయక పోతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి అరుణ, సుబ్బమ్మ, మహిళా సమాఖ్య పట్టణ నాయకురాలు సాదాకున్ నసీబ్ జాన్, స్వప్న, లక్ష్మి పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా అడిషనల్ ఎస్పీ విబి రాజ్ కమల్**

**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన ఫిర్యాదులను న్యాయపరంగా ఉన్న వాటిని సత్వరం పరిష్కరించాలని నిర్లక్ష్యం వహించే పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ విబి రాజ్ కమల్ హెచ్చరించారు. సోమవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం రూపంలో అందజేశారు. ఫిర్యాదుదారులను ప్రతి ఒక్కరిని వారి సమస్యలను స్వయంగా వారితో మమేకమై అడిగి తెలుసుకున్నారు. 45 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం వస్తుందని, పోలీసులంటే ప్రజలకు ఒక భరోసా, ధైర్యం ఉండే విధంగా పోలీసు అధికారులు, పోలీసులు చూడాలన్నారు.



## కలికిరి సీఐకి సన్మానం..



కలికిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం అవ గాహన సంస్థ తరుపున రాష్ట్ర జిల్లా, మండల స్థాయి ప్రతినిధులు సోమ వారం కొత్తగా బాధ్యతలు స్వీక రించిన కలికిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో క్యాలెండరు, ఆర్టీఐ సంస్థ క్యాలెండరును ఆవిష్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు శ్రీమన్నారాయణరెడ్డి, రామకొండారెడ్డి, తాళ్లపాక వేణుగోపాల్, ప్రభాకర్, మురళీ, జ్ఞానేంద్ర, సతీష్ కుమార్‌రెడ్డి, సయ్యద్ బాషా పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష తత్కాల్ ఫీజు పొడిగింపు

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఇంటర్ విద్యామండలి ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఐపీఈ మార్చి 2024 పరీక్ష రుసుము (తత్కాల్ స్కీం) చెల్లింపు కోసం ఆలస్య రుసుముతో గడువు తేదీలు పొడిగించారు. అభ్యర్థులు వారి పరీక్ష రుసుముకు అదనంగా ఆలస్య రుసుము రూ.3వేలు చెల్లించాలి. రుసుము చెల్లించడానికి చివరి తేదీ ఈనెల 10 సాయంత్రం 5 గంటల వరకు ఐపీఈ మార్చి పరీక్ష రుసుము చెల్లించడానికి ఇదే చివరి అవకాశం అని పేర్కొన్న షెడ్యూలు తేదీ తరువాత ఏ కారణం చేతనైనా గడువు తేదీలు ఎట్టి పరిస్థితుల్లో పొడిగించబడవు. అభ్యర్థులు ఇచ్చిన చివరి అవ కాశాన్ని ఉపయోగించుకోవాలని నిబంధనల ప్రకారం అవసరమైన రుసుము ను తాము చదివిన జూనియర్ కళాశాలలో చెల్లించి మార్చి 2024లో జరిగే పరీక్షలకు హాజరుకావాలని ఆర్ఐఓ బండి వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## తహసీల్దారు కార్యాలయం ముట్టడి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

2008లో పేదలకు స్థలాలు ఇచ్చారు. కానీ ఆ రోజు నుంచి నేటి వరకు అధికారులు కానీ, పాలకులు కానీ పేదల కాలనీలు పట్టించుకోక పోవడంతో దారుణమని సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా సోమవారం తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన లబ్ధిదారు లతో ముట్టడించారు. రాష్ట్రమంతా ఊర్లు నిర్మిస్తున్నామని చెప్పుకుంటున్న నాయకులు ఈ ఎపేదల కాలనీలో మౌలిక సదుపాయాలు ఎందుకు ఏర్పాటు చేయలేక పోతు న్నారని ప్రశ్నించారు. 15సంవత్సరాల నుంచి శాంతియుతంగా సమస్యలు పరిష్కరించా లని వేడుకుంటున్నా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అమృత్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, లత, హసీనా, షాబిర్ బాబు, పెంచల్‌రెడ్డి, రఫీ, మధు, హుసేన్‌బాషా, పార్వతి, రాములమ్మ, స్థలాల తీసుకున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదనపు ఎస్పి లోసారి సుధాకర్‌కు ఆత్మీయ సన్మానం



వైవీయూ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఇటీవల అదనపు ఎస్పీగా కడపకు బదిలీ అయిన ప్రముఖకవి లోసారి సుధా కర్‌ను వైయస్సార్‌జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోలీసు గెస్ట్‌హౌస్‌అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు డా.చింత కుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డా.వెల్లాల వెంకటేశ్వరాచారి కలసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ సుధాకర్ పోలీసుశాఖలో గొప్ప పాలనాద క్షునిగా, సాహిత్యరంగంలో అద్వితీయకవిగా విశేష సేవలందిస్తున్నారన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన 'మహాసభలు' గురించి చర్చించినట్లు తెలియ జేశారు. భవిష్యత్‌లో సంఘం నిర్వహించే పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావలసిందిగా కోరినట్లు తెలిపారు. రచయితల సంఘం ఉపాధ్యక్షులు డా.చింత కుంట శివారెడ్డి మాట్లాడుతూ లోసారి సుధాకర్ రచించిన 'మైనపు బొమ్మలు' కవితా సంపుటి యోగి వేమన విశ్వవిద్యాలయంతోపాటు పలు ఇతర విశ్వ విద్యా లయాల్లో పాఠ్యాంశంగా ఉండడం హర్షణీయమన్నారు. కవి అయిన పోలీసు అధి కారి అదనపు ఎస్పీ హోదాలో కడపలో ఉండడం సాహితీవేత్తలకు మరింత ప్రోత్సా హాన్ని కలిగించే అంశమన్నారు.

మూల మల్లికార్జునరెడ్డికి సన్మానం :

ఇటీవల 'రాయలసీమ నాటకరంగ వికాసం' పుస్తకానికి నంది పురస్కారాన్ని అందుకొన్న ఆచార్య మూలమల్లికార్జునరెడ్డిని అదనపు ఎస్పీ లోసారి సుధాకర్ ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో డా.వెల్లాల వెంకటేశ్వరాచారి లోసారి సుధాకర్‌పై రాసిన అభినందన పద్యాలను ప్రముఖ నటుడు వలసిగాండ్ల సుబ్బ రాయుడు వినిపించారు. రచయిత జార్జి, నటుడు రామయ్య పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మోనికా రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 35వ వార్డు సాంబయ్యగారి వీధిలో సోమ వారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జీ జీ.వి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పం పిణీ చేశారు. కార్యక్రమంలో సుబ్బు, పొట్టిపాడు గంధాధర్, శూలం శివ ప్రసాద్, శూలం లక్ష్మిదేవి, మధుబాబు, నాగవేణి, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పట్నం మా బాష, గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకానగర్ కిట్టు, గంగా సుధాకర్‌యాదవ్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాప్ రెడ్డి, హోటల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్

ముద్దనూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



ముద్దనూరు స్థాని క నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం అక్రమ మద్యం తరలి స్తున్న మహిళను అరెస్ట్ చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొర్ర పాడు గ్రామానికి చెందిన గంగమ్మ 20 మద్యం సీసాలు, 10 బీర్ బాటిల్లను తరలిస్తుండగా సీఐ తోటి సిబ్బందితో కలిసి స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పంట నమోదు, ఈకేవైసికి ఫిబ్రవరి 15 ఆఖరు : ఏవో



ముద్దనూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

ముద్దనూరు మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో సమా వేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండ లంలో పంట నమోదు ఈకేవైసి పురోగతి గురించి సిబ్బందితో చర్చించి నట్లు తెలిపారు. మండలంలోని 23రెవెన్యూ గ్రామాల్లో 1476మంది రైతుల పొలాల్లో 3449 ఎకరాల్లో పంట నమోదు చేశారని, తదుపరి 1121మంది రైతులకు గాను 2704 ఎకరాలకు ఈకేవైసి సిబ్బంది పూర్తి చేశారని తెలిపారు. మండలంలో ఏ ఒక్క రైతుకు కూడ పంట నమోదు చేయకుండా మిగిలి పోకుం డా, సమస్య రాకుండా చూసుకోవాలని 100శాతం ఈకేవైసి పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. మండలంలో క్రిమి సంహారక మందులు అవసరం ఉన్న రైతులను గుర్తించి వారికి రాయితీ కింద క్రిమిసంహారక మందు లను ఇండెంట్ పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఒక రైతుకు ఒక హెక్టారుకు 500చొప్పున, గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు 1000రూపాయల చొప్పున రాయితీ వస్తుందని తెలిపారు. సిబ్బంది సకాలంలో పంట నమోదు, ఈకేవైసి పూర్తి చేయాలని తెలిపారు. ఈనెల ఫిబ్రవరి 15 వరకు పంట నమోదుకు, ఈకేవైసి చేయించు కొనుటకు చివరి అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలి పారు. సిబ్బంది అందరు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి సేవకు లుగా పని చేసి మన్ననలు పొందాలని కోరారు. విత్తనాలు ఎరువుల బకాయిలు పెండింగ్ లేకుండా చెల్లిం చాలని సిబ్బందికి సూచించారు.

## ముద్దనూరు ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

ముద్దనూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని తహసీల్దార్ల బదిలీలో భాగంగా ముద్దనూరు తహసీల్దార్ వెంక టేశ్వర్లు అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలంకు బదిలీపై వెళ్లారు. నంద్యాల జిల్లా నంద్యాల మండలం నుండి సోమ వారం నాడు ముద్దనూరు తహసీల్దార్‌గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముద్దనూరు మండ లంలోని రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## సర్వీసు రోడ్డు ఆక్రమణ జరగకుండా చర్యలు చేపట్టాలి

చాపాడు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

మండల కేంద్రమైన చాపాడు లోని మైదుకూరు- ప్రొద్దు టూరుకు ప్రధాన రహదారికి అను సంధాన౦మైన సర్వీసు రోడ్డు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సోమవారం అదే గ్రామానికి చెందిన శ్రీపతి నాగన్న, సుబ్బయ్య, కిషోర్ తహసీల్దార్ భూషణంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధా న రహదారికి సంబంధించిన స్థలంలో శ్రీపతి ప్రభాకర్, సుబ్బరాయుడు, లలి తమ్మ అక్రమ నిర్మాణాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అధికారులు స్పందించి ఆర్అండ్‌బీ రోడ్డును ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## చాపాడు తహసీల్దార్‌గా భూషణం బాధ్యతలు స్వీకరణ

చాపాడు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



చాపాడు మండల తహసీల్దార్‌గా సోమ వారం భూషణం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ రెగ్యులర్ తహసీల్దార్‌గా పని చేస్తున్న సుభానిని ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో డిప్యూటి తహసీల్దార్‌గా భాధ్యతలు నిర్వహి స్తున్న యామిని ఇంచార్జ్ తహసీల్దార్‌గా విధులు కొనసాగించారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లా నుంచి భూషణం చాపాడు తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ మం డల వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు టిడిపి సంసిద్ధం

### టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నిక లలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు టిడిపి సంసిద్ధంగా ఉందని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యు లు ఆర్.శ్రీనివాసుల రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక 32వ వార్డులో మాజీ కౌన్సిలర్ గుల్ల దుర్తి సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి కార్యాలయాన్ని టిడిపి ఇన్జార్జీ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభు త్వాన్ని ఓటమి పాలు చేసి గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నామని, జిల్లా లోని ఏడు నియోజికవర్గాలు టిడిపి కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ చేసిన అభివృద్ధిలో ఐదు శాతం అభి వృద్ధి కూడ జగన్ చేయలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర లభిం చడం లేదని గత టిడిపి పాలనలో రైతులను ఆదుకుందని తెలిపారు. కనీసం డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన పరికరాలు కూడ జగన్ ప్రభుత్వం ఇచ్చిన పాపా న పోలేదన్నారు. 40ఏళ్లుగా జిల్లాలో వైఎస్ఆర్ కుటుంబాన్ని ఆశీర్వది స్తున్నా కడప జిల్లాలో అభివృద్ధి శూన్యం అన్నారు. ఒక్కసారి టిడిపికి జిల్లాలో అవకాశం ఇవ్వాలని, గతంలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తామని పేర్కొ న్నారు. రాష్ట్రంలో టిడిపి జనసేన కలయికతో అఖండ విజయం సాధించి 150 నియోజిక వర్గాలలో విజయకేతనం అడుగులు వేస్తున్నామన్నారు. రానున్న తమ ప్రభుత్వం లో జాతీయ రహదారులు, రైలు మార్గాలు, స్టీల్‌ప్లాంట్ సాధన కోసం కృషి చేస్తా మని హామీ ఇచ్చారు. అనంతరం ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం అందుబాటులో ఉండే విధంగా మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారం భించామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా టిడిపి కార్యాలయాన్ని సందర్శించి తమ దృష్టికి తెస్తే పరిష్కారం చూపుతా మన్నారు. మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను వైసిపి ప్రభుత్వం ఏది అమలు చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించామని, రాబోయే సార్వత్రిక ఎన్నిక లలో ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముం దుగా గాంధీ రోడ్డు నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా ర్యాలీగా బయలు దేరి నూతన టిడిపి కార్యాలయానికి చేరుకొని కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఈశ్వర్ రెడ్డి నగర్‌లోని పూల కాజా నివాసం దగ్గర విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహణ కార్యక్రమం

ముద్దనూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



మండల పరిధిలోని కే.తిమ్మా పురం రాజు గురువాయి పల్లె కొత్త పల్లి పోలింగ్ స్టేషన్ల పరిధిలో మం డల సెక్టోరియల్ అధికారి వెంకట కృష్ణారెడ్డి, స్థానిక సీఐ దస్తగిరి ఆధ్వ ర్యంలో సోమవారం ఓటు హక్కుపై అవగాహణ కార్య క్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఓటు అనే ఆయుధంతో ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని సుభిక్షమైన ప్రభుత్వ పాలన పొందాలని కోరారు. ఈ సంధర్భంగా ఈవీఎంల పరికరాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది నవతేజ, రెవెన్యూ అధికా రులు, ఏఎస్ఐ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటి డిఈఓ

ముద్దనూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



స్థానిక మండల ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమ వారం జిల్లా డిప్యూటి డిఈఓ కృష్ణప్ప ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. విద్యార్థుల హాజరుతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఎన్ఐపీ (లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్) సమర్ధవంతంగా నిర్వ హించడం ద్వారా విద్యార్థుల్లో ఆశిం చిన ఫలితాలు సాధించవచ్చు అన్నా రు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్ధ్యాలను పరీక్షించి, విద్యలో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనం తరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వర నాయక్, సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు రాజబాబు, ఉపాధ్యాయులు, పాఠ శాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాగూర్ దర్గా ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



తమిళనాడులోని నాగూర్‌లో వెలసిన చారిత్రాత్మకమైన హజరత్ షాహుల్ హమీద్ సాహెబ్ దర్గాలో నాగూర్ దర్గా ప్రెసిడెంట్ సయ్యద్ మొహమ్మద్ ఖలీఫా సాహెబ్ ఖాద్రి మనవరాలు పెళ్లి వేడుకలో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలా వుద్దీన్ పాల్గొని పెళ్లికుమారునికి దర్గా ప్రెసిడెంట్‌ను ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. తొలుత దర్గాలో సయ్యద్ సలావుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ దర్గాలో ప్రార్థనలు నిర్వహించినందుకు మనసుకు ప్రశాంతత లభించిందన్నారు. కార్య క్రమంలో కడప నగరం నుంచి ముస్లిం ప్రముఖులు, భకక్తులు పాల్గొన్నారు.

## కోడూరు, రాజంపేట అసెంబ్లీ, పార్లమెంటుకు దరఖాస్తు సమర్పించిన చార్లెస్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో సోమవారం రాష్ట్ర కార్య దర్శి చీకటి చార్లెస్ రాజంపేట, కోడూరు అసెంబ్లీ స్థానానికి రాజం పేట పార్లమెంటు స్థానానికి దర ఖాస్తులను సమర్పించారు. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా, జిల్లా సేవాదళ్ ఛైర్మన్‌గా, 2017లో పీసీసీ సభ్యునిగా, 2018లో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబరుగా అనేక పదవులతో కాం గ్రెస్ పార్టీకి సేవలు అందించిన చీకటి చార్లెస్‌కు అధిష్టానం అవకాశం కల్పిస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తమ స్థలాలకు రక్షణ కల్పించండి

### - మాకు న్యాయం చేయండి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



భూ అక్రమార్కులతో కుమ్మ క్కై పేదల పట్ల దౌర్జన్యంగా వ్యవ హరిస్తున్న బద్వేలు అర్బన్ సీఐపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవా లని తమ స్థలాలకు తగిన చర్యలు తీసుకోవాలని తమ స్థలాల కు రక్షణ కల్పించాలని బాధితులు తుమ్మ లూరు సరస్వతి మునిరత్నంలు జిల్లా ఎస్పీని కోరుతున్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. నకిలీ డీ-ఫారాలు, నకిలీ అగ్రిమెం ట్లు బినామీల పేర్లతో తయారు చేసి దౌర్జన్యంగా స్థలాలను ఆక్రమించి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న భూ కబ్జాదారులతో సీఐ ములాఖత్ అయ్యారన్నారు. భూ అక్రమణదారులతో సీఐ ములాఖత్ అయ్యారన్నారు. భూ ఆక్రమణ దారుల పై చర్యలు తీసుకోవాల్సిన సీఐ వారితో కుమ్మక్కై పేదల ఇళ్ల స్థలాలపై కిరాయి రౌడీలతో దాడులు చేశారన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తే భూ కబ్జాదారులతో భాగస్వామి అయి ప్రభుత్వ ఉద్యోగి అయిన సీఐ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆక్రమణదారులకు అండగా ఉంటున్నారన్నారు. మా స్థలాలను కబ్జా చేస్తూ తమ మాన ప్రాణ రక్షణ లేకుండా చేస్తున్న సీఐతో పాటు తమ ఇంటి నిర్మాణ గోడలు పగలగొట్టించిన భూ కబ్జాదా రులు ఈదల నరసిం హా, కొల్లు సుబ్బారెడ్డి, తండ్రితో పాటు ఇతర దౌర్జన్యకారులపై చట్టపరమైన చర్య లు తీసుకొని తమతో పాటు తమ స్థలాలకు రక్షణ కల్పించాలని కోరారు.

## 10న కారు వేలం

రామాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మద్యం అక్రమ రవాణా కేసులో పట్టుబడిన కారును ఈనెల 10వ తేదీ వేలం వేస్తున్నట్లు రామాపురం ఎస్సై బీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు పోలీసు స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు.

## భూ ఆక్రమణలు తొలగించాలని వినతి



రామాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన కొందరు రైతులు ప్రభుత్వ భూమిని చెరువును చెరువుకు నీటిని సరఫరా చేసే కాలువను ఆక్రమిస్తున్నారని మండల రెవెన్యూ అధికారి అరవింద్ కిశోర్‌కు శని వారం ఆ గ్రామం రైతు వినతిపత్రం అందజేసినట్లు సోమవారం రామా పురంలో విలేకరులతో మాట్లాడారు. తమకు ఓబుల్‌రెడ్డిగారిపల్లి నందు 35 సెం ట్లు సొంత భూమి ఉందని ఈ పొలానికి ఆనుకొని ఉన్న చెరువు సర్వే నంబరు 213 సర్వే నంబరు 197-1 అలాగే చెరువుకు నీటి సరఫరా చేసే కాలువ సర్వే నంబరు 1176, 184/2(1.50ఎకరాలకుపైగా)లను కొందరు రైతులు వారి సొంత అవసరం కోసం కాలువను చెరువును పూడుస్తున్నారని ఫిర్యాదు లో తెలిపా మన్నారు. అడ్డు వచ్చిన తనపై దాడికి దిగుతున్నారని మండల రెవెన్యూ అధికా రికి ఇచ్చిన వినతిపత్రంలో తెలియజేశారు. ఈ విషయంపై తహసీల్దారును వివ రణ కోరగా భూమి వద్దకు వెళ్లి పరిశీలించి రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు.

## సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మండలంలోని పెండ్లిమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిత్తూ రు జిల్లా నుంచి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూస్తామని ప్రజల శాంతిభద్రతలకు పాటు పడతామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూతులు పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సై సునీల్ కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ జోన్ అధ్యక్షులుగా సుబ్రమణ్యం

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం, న్యాయపోరాట సమ న్వయ కమిటీ రాయలసీమ జోన్ అధ్యక్షులుగా కటికం సుబ్రమణ్యంను జాతీయ ఛైర్మన్ కంచర్ల సురేష్ నియ మించినట్లు ఆదివారం ప్రకటించారు. మండల కేంద్రం లోని కటికం వారి పల్లెకు చెందిన కటికం సుబ్రమ ణ్యం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా రు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని సుబ్రమణ్యం తెలిపారు.

## రాబోయేది టీడీపీ ప్రభుత్వమే

కమలాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



బాబు స్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమ వారం చదిపిరాళ్లలో ప్రజలతో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు పథకాలను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామన్నారు. వైసీపీ అరాచకాలను అరికట్టాలంటే టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వాసుదేవంరెడ్డి, దళిత టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం, 5వ తరగతికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కమలాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ఇంటర్ మొదటి సంవ త్సరం ప్రవేశాలకు బాలురు బాలి కల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తు న్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తులశమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అభ్యర్థి తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సర ఆదాయం రూ.లక్షకు మంచి ఉండరాదన్నారు. రిజిస్ట్రేషన్లు అన్ని గురుకుల విద్యాలయాల్లో ఎస్సీ 75 శాతం, బీసీసీ-12, ఎస్టీ 6 శాతం ఇతరులకు 2శాతం సీట్లు కేటాయించడం జరిగిం దన్నారు. మార్చి 10వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరి న్ని వివరాలకు తమ కళాశాలలో సంప్రదించవచ్చన్నారు.

## వృద్ధులకు అన్నదానం..



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కడప నగరం పాత రిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో సోమ వారం కీ.శే.సుబ్బా రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా వైసీపీ సీనియర్ నాయ కులు, వైఎస్.జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ఆ దేవుడు కల్పించిన మహా భాగ్యమని పేర్కొ న్నారు. తన తండ్రి మలిరెడ్డి సుబ్బారెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శంకరాపురం అశోక్‌కుమార్, వల్లీ బాషా(బొమ్మన్), సుబ్బరాయుడు, ఆర్‌కేనగర్ బాబు, మాధవ రెడ్డి, ఆదరణ నిరా శ్రయుల వసతి గృహ నిర్వాహకులు విజయ్‌బాబు, అనూష పాల్గొన్నారు.

## అపోహలు వద్దు క్యాన్సర్‌పై అవగాహనే ముద్దు



వైవీయూ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4న పురస్కరించుకొని ప్రభుత్వ పురుషుల కళాశాల కడపలో జంతు శాస్త్ర విభాగము ప్రభుత్వ పురుషుల కళాశాల, జన విజ్ఞాన వేదిక, సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై ఛాయా చిత్ర అవగాహన కార్యక్రమం కళాశాల క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్‌కు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్ర నాథ్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి అన్ని వర్గాల వారిని కబళిస్తున్న సమస్య క్యాన్సర్ ఆరోగ్య సమస్యలలో కెల్లా అతి ప్రమాదకరంగా మారిందని ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే ఆధునిక వైద్య పద్ధతుల వల్ల వ్యాధిని నియంత్రించవచ్చని చికిత్స తో క్యాన్సర్‌ను జయించవచ్చు అని జీవితం ఎంతో విలువైనది సాంప్రదాయక ఆహా రపు అలవాట్లు ప్రాణాయామం ధ్యానం అవలంబించి మానసిక ప్రశాంతతతో క్యాన్సర్ ను దరిచేయకుండా దారిచేరనీయకుండా జీవించవచ్చు అని తెలిపారు డా. పి. రవి శేఖర్, జంతు శాస్త్ర విభాగధిపతి,క్యాన్సర్ రాత్రికి రాత్రి వచ్చే వ్యాధి కాదు అది వస్తే కొన్ని సంకేతాలను పంపిస్తుంది వాటిని పట్టించుకోకపోతే వ్యాధి ముదిరి ప్రాణాంతకం అవుతుందని క్యాన్సర్ ఎంతో సంక్లిష్టమైన దానిని ఎదు ర్కొనే విశిష్టమైన వైద్య విధానాలు ఎన్నో ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి కావలసిందల్లా క్యాన్సర్ గురించి ఒక అవగాహన అవగాహన ఉంటే క్యాన్సర్ ను అధికమించి నిండు నూరేళ్లు జీవించవచ్చని తెలిపారు. ప్రకృతి సిద్ధంగా పండిన తాజా ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం, ఆహారంలో కొవ్వుతక్కువ పాలలో ఉండేలా చూసుకోవడం, ఊబకాయం రాకుండా చూసుకోవడం, రోజుకు కనీసం 40 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, చక్కటి జీవనశైలిని పాటించడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు అని తెలిపారు. సివి రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి తాను రూపొందించిన వివిధ ఛాయాచిత్రాల ద్వారా క్యాన్సర్ గురించి క్యాన్సర్ లోని వివిధ రకాలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సరు రొమ్ము క్యాన్సరు లక్షణాలు వాటి నివారణ ఉపాయాలు క్యాన్సర్ నివారణ స్లోగన్లు చక్కటి జీవనశైలి తెలియజేస్తూ వాకర్స్ కు ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమేష్ డా. వై. సావిత్రి, డా.డి వీర నాగేంద్ర కుమార్ జంతు శాస్త్ర అధ్యాపకులు. సైన్స్ క్లబ్ గౌరవ సలహాదారు డాక్టర్ బి రామచంద్ర.జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు నరసింహారెడ్డి పాల్గొన్నారు

# మల్లయ్యదార్లకు ఎమ్మెల్యే వరం

పెద్దమండ్యం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



మండంలోని మత్తయ్యదార్లుకు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి వరాలజల్లు కురిపించారు. ఎన్నోసంవత్సరాలుగా పెద్దమండ్యం మండలం స్థానిక పంచాయితీ బురుజుకురవపల్లెకు చెందిన శారదయ్య,మల్లయ్యదార్ల బృందం10మందికి 3కుంటస్థలం,2ఎకరాలభూమి,ప్రతినెల 2వేల రూపాయల ఆర్థికసాయం అందిస్థామని ప్రకటించారు.దీంతోవారుఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం చేసిఅభినందనలు తెలిపారు.వీరుప్రతిసంవత్సరం మల్లయ్యదార్ల వేషంవేసి మల్లికార్జునస్వామి మహిమలనుఊరూరు తిరిగి బిక్షాటన చేసుకుని జీవించేవారు.దేవాదాయశాఖవారువీరిదుర్బ జీవతాన్ని పట్టించుకోలేదని ఎన్నోసంవత్సరాలు అర్జీలుపెట్టుకున్నావారి గోడుపట్టించుకోలేదు.ఈవిషయం ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్ళడంతోవారికి ఆర్థికసాయం అందించి ఆదుకోవడం చాలాగొప్పవిషయమని సర్పంచ్ బాషాకొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసిరమేష్,సర్పంచ్కంట్కి విశ్వనాదరెడ్డి,కలిచెర్లసర ్పంచ్ విశ్వనాథ,ఎంపిటీసి జయరాం,చంద్రా,కో ఆప్షన్ఖాదర్వల్లి,వైసీపియూత్లీడర్ షబ్బీర్,కేశవ, మల్లయ్యదారు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో తెదేపా విజయ ఢంకా మోగిస్తాం

జి.శంకర్ యాదవ్



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా విజయఢంకా మోగించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ హర్షధ్వానాల మధ్య ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తంబళ్లపల్లె మండలంలో జయహో బీసీ కార్యక్రమానికి బీసీలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేశారు. గంగుల్రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో బీసీలకు ఒరిగిందేమీ లేదని వారిపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించినట్లు చెప్పారు. బీసీల ఓట్లతో గెలిచిన వైకాపాకు ఆ బీసీలే రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటి వలస నాయకులకు బుద్ధి చెప్పి అమ్మలాంటి తెదేపాను ఆదరించాలని కోరారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైకాపా మాయమాటలు చెప్పి తంబళ్లపల్లెలో 46వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని రాబోయే ఎన్నికల్లో బబీసీలు 76 వేల ఓట్లతో తరిమిట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమే అని వైకాపా అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇన్ఛార్జి సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా పాలనలో మైనింగ్, ఇసుక మాఫియా భూముల ఆక్రమణ తప్ప అభివృద్ధి జరిగింది శూన్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తొలుత తంబళ్లపల్లె పాత బస్టాండు నుంచి బీసీలు పెద్దఎత్తున జయహో బీసీ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట బీసీ సంఘం నాయకుడు సురేంద్ర, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, బేరే శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, కృష్ణమూర్తి నాయుడు, సోమశేఖర్, సిద్ధమల్రెడ్డి, కోటకొండ రెడ్డప్ప, గంగరాజు, నర్సరీ శివ, నరసింహులు, రామచంద్రారెడ్డి, శంకర్రెడ్డి, నారాయణ, వందలాది మంది టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పెద్దమండ్యం తాసీల్దార్గా లక్ష్మణనాయక్

పెద్దమండ్యం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



పెద్దమండ్యం తాసీల్దార్గా లక్ష్మణనాయక్ సోమవారం పదవీబాద్యతలు చేపట్టారు. ఎన్నికలదృశ్యా తాసీల్దార్ల బదలీలుమాములే కావడంతో అనంతపురం జిల్లానుండి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.ఇక ్కడ పనిచేస్తున్న రాము కడపజిల్లాకు బదిలీపై వెళ్లినట్లు తెలిపా రు. అలాగే పెద్దమండ్యఎస్గా గతసంవత్సరం ఇక్కడపనిచేసి మదనపల్లెకు బదిలీ పైవెళ్ళిన వెంకటేష్ను మళ్ళీఇక్కడికే బదిలీచేయడంతో ఎస్ఐవెంకటేష్ బాద్యతలు స్వీకరిం చారు. ఇక్కడున్నఎస్ఐ రామాంజనేయులు ప్రమోషన్

## రైతుల రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

– తహసీల్దారు బ్రహ్మయ్య

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని రైతుల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని సహచర రెవెన్యూ ఉద్యోగులు తనకు పూర్తి సహకారం అందించాలని నూతన తహసీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎన్నికల నియమావళిలో భాగంగా అనంతపురం జిల్లా రాయదుర్గం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను వారి సమస్యలపై కార్యాలయం చుట్టూ తిప్పించుకోరాదని అదే విధంగా రెవెన్యూతో పాటు ఇతర సమస్యలపై అందుబాటులో ఉండాలని సూచించారు.కార్యక్రమంలో మండల అధికారులు కెవిన్, వీఆర్వో సంఘ అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, మాధవరెడ్డి, రమణ, భరత్, శ్రీరాములు, మంజునాథ్,భద్రయ్య,ఆపరేటర్లు కిశోర్,దినకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నాటక మంత్రిని కలిసిన ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీమ్



పీలేరు, ఫిబ్రవరి 05 ప్రభాతవార్తః

కర్నాటక రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసి సుధాకర్ను రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కలిశారు. సోమవారం కర్నాటక రాష్ట్రం చింతామణి నియోజకవర్గం చిన్న సంద్రాలో హజరత్ మహబూబ్ షావలి వారి ఉరుసు కార్యక్రమంలో మంత్రి సుదాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కర్నాటక మంత్రి సుదాకర్ను కలిసి ఏపీలో సీఎం జగన్ సామాజిక న్యాయాన్ని ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్న తీరు గురించి వివరించారు. అలాగే లోక్సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నియోజకవర్గ అభివద్ధికి అందిస్తున్న సేవలు అభివద్ధి గురించి కర్నాటక మంత్రి సుధాకర్కు తెలిపారు. వాల్మీకిపురంలోని శ్రీపట్టాభిరామస్వామి వారి ఆలయం శ్రీషిరిడిసాయి నాధుడి ఆలయాల గురించి వివరించి సందర్శించాలని మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చినసంద్ర మైనారిటీ నాయకులు కౌసర్బేగ్, హిదాయతుల్లాబేగ్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల ముఖ్యమంత్రిని సాగనంపాలి

జనసేన నాయకులు రామాంజనేయులు



మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని సాగనంపాలంటూ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. సోమవారం 53వ రోజు పట్టణంలోని ఎన్టిఆర్ సర్కిల్, రామాలయం వీధి, సొసైటి కాలనీ, పిఅండ్టి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితాతో కలసి ఆయన మాట్లాడుతూ తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి ప్రజలకు ఏం చేస్తారన్నారు. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. పట్టణంలో కూడా ప్రజలు మౌళిక వసతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జనసేన, టిడిపి ఉమ్మడిగా పోటీచేసే ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. పవన్ కళ్యాన్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, శోనూ, కప్పాల శంకర్, కోటకొండ చంద్రశేఖర్, తుపాకుల ధరణి, యాసిన్, వెంకటేష్, సిద్దప్ప, చంద్రశేఖర్,పద్మావతమ్మ పాల్గొన్నారు.

## విఆర్ఓ అవినీతి అక్రమాలపై కలెక్టర్కు ఫిర్యాదు



మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

రూరల్ మండలం పొన్నూటిపాలెం విఆర్ఓ నారాయణపై సోమవారం జిల్లా కలెక్టర్కు బహుజన యువసేన ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ విఆర్ఓ గ్రామంలో 140ఎకరాలు ఉండాల్సిన భూమిని 170 ఎకరాలుగా ఆన్లైన్ చేశారని ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా ఆ భూమికి ఎలాంటి హక్కులేని వారికి కూడా ఆ సర్వేనెంబర్లో భూమి ఉన్నట్లు సృష్టించి ఆన్లైన్ చేయించినట్లు తెలిపారు. ఈ విషయంపై గతంలో ఆర్డీఓకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజమైన భూ హక్కుదారులను గుర్తించి వారికి చెందిన భూమిని వారికే చెందేలా న్యాయం చేయాలన్నారు.కార్యక్రమంలో రైతులు భయ్యారెడ్డి, చలపతి, రాజకుమార్, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు,రఘుపతి,నరసింహులు పాల్గొన్నారు.

## వాల్మీకి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టి రిజర్వేషన్ తీర్మాణం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు పొదల నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సబ్కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వాల్మీకులకు ఎస్టి రిజర్వేషన్ బిల్లు పెట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో వాల్మీకులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఎన్నికల కోడు అమల్లోకి రాకమునుపే వాల్మీకులకు న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, తరిగొండ రఘు, నాగినేని గోవింద, నిమ్మనపల్లె లక్ష్మన్న, బొగ్గిటి మధుబాబు, శ్రీరాములు, క్రిష్ణమూర్తి, పొదలరెడ్డప్ప,మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రకాలనీలో కార్డెన్సెర్చ్

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



పట్టణంలో చంద్రకాలనీలో సోమవారం ఉదయం కార్డెన్సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్లో 9బస్తాల బియ్యం, ఇసుక ట్రాక్టర్ సీజ్ చేశారు. జిల్లా ఎస్పి క్రిష్ణారావు ఆదేశాల మేరకు రెండవ పట్టణ సిఐ యువరాజ్ తన సిబ్బందితో కార్డెన్సెర్చ్ నిర్వహించామని పోలీసులు తెలిపారు. అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేశామని అందులో వాహనాల తనిఖీ చేస్తుండగా వాల్మీకిపురంకు చెందిన సమీవుల్లా అనే వ్యక్తి ఆటోలో 9బస్తాల పిడిఎస్ బియ్యం సుమారు 440 కిలోనల వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఇంకా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. ఎన్నికల దృస్ట్యా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు అమవంతు సహకారం అందించాలని అక్రమ మద్యం, అసాంఘీక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ కార్డెన్సెర్చ్లో రెండవ పట్టణ ఎస్ఐఆ వెంకటసుబ్బయ్య, ఇనైతుల్లా ఏఎస్ఐలు ఇమామ్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతా

– ఎస్సై శివకుమార్

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సహించేది లేదని ఉక్కుపాదం మోపి నివారిస్తామని ఎస్సై శివకుమార్ హెచ్చరించారు. సోమవారం తంబళ్లపల్లె ఎస్సైగా శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లా గాలివీడు నుంచి ఎన్నికల నియమావళిలో భాగంగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు సజావుగా జరగడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు, జూదం, మట్కా, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం సరఫరా నిరోధానికి కృషి చేస్తామన్నారు. ఈయన వెంట హెడ్ కానిస్టేబుల్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటేలోలో విజయం

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఫొటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్-2024 జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీ ఛాంపియన్ షిప్లో పవన్ కాన్సెప్ట్ స్కూలు విద్యార్థులు 2 మొదటి స్థానాలు, ఒకటి 2వ స్థానం, ఒకరు 3వ స్థానం మొత్తం 4 ట్రోఫీలు కుమితే(ఫైట్)లో విజయం సాధించినట్లు ఆ పాఠశాల అధినేత ఎల్.జోగిరామరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

# నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మహబూబ్బాషా

పీలేరు, ఫిబ్రవరి 05 ప్రభాతవార్తః



పీలేరు నూతన తహశీల్దారుగా మహబూబ్బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డిటి.విజయారెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. రీసర్వే డిటి సుబ్రమణ్యం, ఆర్ఐ చాణుక్య, ఏఎస్ఓ రామమోహన్, రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషిచేస్తానన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యం తగదు

మాలమహానాడు అద్యక్షులు

పీలేరు, ఫిబ్రవరి 05ప్రభాతవార్తః



మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు యామల సుదర్శనం రాయలసీమ గౌరవ అధ్యక్షులు ఎస్టీడీ హరి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్బంగా మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యం తగదని తెలియజేశారు. కలికిరిలో దళితులపై దాడికేసులో ప్రధాన నిందితులను అలాగే పలు కేసుల్లో అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యం తగదని తెలియజేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే సోమవారం పెద్ద ఎత్తున డీఎస్పీ ఆఫీసు ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు ఉపాధ్యక్షులు మనోహర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు మలతోటి నరేష్, రామచంద్ర, హరి, విజయ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే బీసీల అభివృద్ధి



కేవి.పల్లె, ఫిబ్రవరి 05 ప్రభాతవార్తః

తెదేపాతోనే బీసీలు అభివద్ధి చెందారని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలపై దౌర్జన్యాలు పెరిగాయన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు బీసీల అభివద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆదరణ పథకంలో కుల వత్తులవారికి వత్తి పనిముట్లు పంపినీ చేశారని గుర్తుచేశారు. తెదేపా వచ్చిన తరువాతనే బీసీలలో రాజకీయ చైతన్యం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరమణనాయుడు, రెడ్డెప్పరెడ్డి, ద్వారక, జనార్దన్ గౌడ్, కష్ణయ్య, వెంకటేశ్వరరావు, రవిచంద్రారెడ్డి, త్యాగరాజు, జ్ఞానమూర్తి, బాబురెడ్డి,కాటమరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతోనే ఉపాధి

చిన్నమండెం, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త):




విలువలతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సరైన సమయంలో ఉపాధి పొందవచ్చునని కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అన్నారు. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పతకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. పది, ఇంటర్ తరువాత ఏ ఉన్నత అభ్యసిస్తే ఎటువంటి ప్రయోజనాలు, ఉపాధి పొందవచ్చో రీసోర్స్ పర్సన్ సుబ్బరాయుడు కళాశాలలో ఏర్పాటు చేసిన కెరీర్ ప్లానింగ్ అండ్ గైడెన్స్ కార్యక్రమంలో పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ నవీన్కుమార్, ఆర్పీఎస్ నరసింహులు, రామరాజు, గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో వీరారెడ్డి సేవలు మరువలేనివి

వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః



ఎంఈవో వీరారెడ్డి సేవలు మరువలేనివని, మూడు మండలాలలో చక్కగా సేవలు అందించారని పలువురు కొనియాడారు. వేంపల్లెలోని భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో బండి వీరారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంఈవోలు జాఫర్ సాదిక్, స్టాలిన్ఐజాక్లు విచ్చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో వీరారెడ్డి సతీమణి సుబ్బమ్మ, ఎంపీపీఎస్ మెయిన్ హెచ్ఎం రాజేశ్వరి, ఐఈఆర్టీలు యశోద, సుజాత, సీఆర్పీలు కల్యాణి, నాగరాణి, సూర్యకుమారి, ఎంఐఎస్ అబ్దుల్కాదర్, ఫిజియోథెరఫిస్టు ఆనంద, సుకన్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి



పులివెందుల రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః

యువత విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించే విధంగా యుక్తవయసు నుండే ప్రణాళికలు రూపొందించుకుని వాటికి అనుగుణంగా ప్రయత్నించాలని మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ మనోహర్రెడ్డి నివాసంలో ఇటీవల నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువతలో నైపుణ్యాల ను గుర్తించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని, ఇప్పటికే మంచి ప్రతిభ గల క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార ్యక్రమంలో రెండో వైస్చైర్మన్ హఫీజ్, కౌన్సిలరు కోడిరమణ, జేసీఎస్ ఇన్ఛార్జి పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్లు చంద్రమౌళి, పురుషోత్తం, డేనియల్, రాజశేఖర్, వికలాంగుల నెట్వర్క్ డైరెక్టరు రఘునాథరెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దారు బాధ్యతలు స్వీకరణ

దువ్వూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



దువ్వూరు మండల తహసీల్దారుగా సోమవారం ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు. దువ్వూరులో పనిచేస్తున్న తహసీల్దారు సత్యసాయి జిల్లాకు బదిలీ కాగా ఆమె స్థానంలో ఆత్మకూరులో తహసీల్దారుగా పనిచేస్తున్న ఉమారాణిని దువ్వూరు మండలానికి బదిలీ చేశారు. తహసీల్దారు సోమవారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలు అందజేస్తామన్నారు. తమకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది సహకరించాలని కోరారు.

## 30 మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మండలంలోని సంగటిదిమ్మాయపల్లె గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 30 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అలాగే మూడిండ్లపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2700 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

సంబేపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మండలంలో ఖాళీగా ఉన్న రెండు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఎంపీడీవో నిర్మలా కుమారి తెలిపారు. పీఎన్ కాలనీ గ్రామ పంచాయతీలో ఓసీ జనరల్ దుద్యాల గ్రామ పంచాయతీలో ఓసీ జనరల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి అదే గ్రామ పంచాయతీ సభ్యులు అయి ఉండి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 14వ తేదీ అని 15న పరిశీలన, 17న ఇంటర్వ్యూలు, 18న ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించి 19వ తేదీ శిక్షణ ఇచ్చి ఫిబ్రవరి 20వ తేదీన విధులలో చేరాల్సి ఉంటుందన్నారు. అర్హత కలిగి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తహసీల్దారు, ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

సంబేపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

సంబేపల్లె తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవోగా నిర్మలాకుమారి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తహసీల్దారుగా పని చేస్తూ సంబేపల్లెకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దారు కడప జిల్లా బి.కోడూరుకు బదిలీపై వెళ్లారు. సంబేపల్లె ఎంపీడీవోగా పనిచేసిన నరసింహులు పదవీ విరమణ పొందడంతో ఆ స్థానంలో ఎంపీడీవో నిర్మలా కుమారి అనంతపురం జిల్లా సింగమల ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై సంబేపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తామన్నారు.

## కాంతమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి



చిన్నమండెం, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త):

మండలంలోని దిగువగొట్టివీడు హరిజనవాడలో చాకిబండ అశోక్ తల్లి కాంతమ్మ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ ప్రతాప్నాయుడు, కాంట్రాక్టర్ దేవగోపాల్నాయుడు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు నాగేశ్వరరావు, హనుమంతునాయుడు, వార్డు మెంబర్ రెడ్డప్ప, వెంకటరమణ, అశోక్, పెద్దరమణ, చిన్నరమణ, బండకింద మనోహర్, బడిశెట్టి రవి, వాకా వాసు, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె తహశీల్దార్గా రమాదేవి



మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

మదనపల్లె తహశీల్దార్గా రమాదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఉన్న తహశీల్దార్ మహబూబ్చాంద్ ఎన్నికల నేపథ్యంలో తిరుపతికి బదిలీ కావడం జరిగింది. అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న రమాదేవి ఇక్కడికి నియామకం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మదనపల్లె మండల పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకొంటామన్నారు.

## కురబలకోట నూతన తహశీల్దార్గా ఈశ్వరమ్మ



కురబలకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

కురబలకోట మండల నూతన తహశీల్దార్గా ఎన్.ఈశ్వరమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడక పనిచేస్తున్న భీమేశ్వర్రావు ఎన్నికల బదిలీలో భాగంగా వైఎస్ఆర్ కడపజిల్లా సింహాద్రిపురానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లా సింగనమల తహశీల్దారన్ ఎన్.ఈశ్వరమ్మ ఇక్కడికి బదిలీ చేశ్గారు. ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు.

## విద్య, ఉపాధి అవకాశాలతో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలి

**బద్వేలు ,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**



బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం1వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో స్పెషల్ క్యాంపులో ఐదవరోజు జాతీయ సేవా పథక వాలంటీర్లతో గ్రామంలోని ప్రతి ఇంటికి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ సర్వే నిర్వహించడం జరిగిందని యూనిట్ సమన్వయకర్త డాక్టర్ దొరస్వామి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్ మాట్లాడుతూ గృహ వినియోగంలో విద్య, ఉపాధి ఆర్థిక అంశాలపై ప్రజలందరూ అవగాహన కల్పించడాలని, సామాజిక రంగంలో అసమానతలు తొలగించేందుకు, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించి, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటసుబ్బారెడ్డి, అధ్యాపకులు శ్రీనివాసులు, సీ.హెచ్. ఈశ్వరయ్య, మహేష్, జి.ఈశ్వరయ్య, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 11వ ఏపిఎస్పి బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్ బాధ్యతలు స్వీకరణ

**సిద్ధవటం,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:**



సిద్ధవటం మండలంలోని భకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ గా పనిచేసిన శ్రీనివాసరావు కర్నూలు 2వ బెటాయిన్ కు బదిలీ కాగా కర్నూలు 2వ బెటాలియన్ లో పని చేస్తున్న రవిశంకర్ 11వ బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి,సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ పి.ఎన్.డి ప్రసాద్,డిఎస్పీ జయప్రసాద్,ఆర్ఐలు శ్రీనివాసరావు,ఆలీ బాషా, రంగరావు సి.ఆర్.కే రాజు,దానయ్య,బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాహశీల్దారుగా రోశన్న బాధ్యతలు

**గోపవరం,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త;**



మండల తాహశీల్దారుగా ఎమ్,రోశన్న సోమవారం బాధ్యతలను స్వీకరించారు.ఎన్నికల నిభందనల మేరకు గోపవరంలో బాధ్యతలను నిర్వహించనున్నారు.తిరుపతి జిల్లా,నాయుడుపేట మండలంలో పనిచేస్తూండేవారు.బాధ్యతల అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమంలో తన వంతు సహాయ సహకారాలను ప్రజలకు అందిస్తామన్నారు.

## బి.జంగాలపల్లెలో బాబూ ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



**జమ్మలమడుగు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

మైలవరం మండలం బి.జంగాలపల్లె గ్రామంలో సోమవారం బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ, తల్లి సరస్వతమ్మలు ముందుగా గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రస్తుత పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పోవాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, యశోధ, సరస్వతతి, దస్తగిరమ్మ, శీలమ్మ, రాణి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్, గోపాల్, కృష్ణయ్య, హుసేన్, సంజీవరాయుడు, శ్రీను, శీను, చెన్నరాయుడు, కొండారెడ్డి, సంజీవకర్ణ, నాగయ్య, శివరాంరెడ్డి, భాస్కర్, మహ్మద్, పాములేటి, రామచంద్రారెడ్డి, నరసింహా, నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, జగన్‌రెడ్డి, రవీంద్ర, రాజారెడ్డి, అబ్దుల్, బాలరాజు, ఫకృద్దీన్, శ్రీరాములు, పుల్లయ్య, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సుపరిపాలన



**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పాలనలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా బీజేపీ అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం కడప బీజేపీ కార్యాలయంలో పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. ఏపీ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం అనేక నిధులుకేటాయించిందని తెలిపారు. పేదలకు ఇళ్లు, ఆహార భద్రత, రైతులకు చేయూత అందించిందన్నారు.కార్యక్రమంలో కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేపీ నాయకులు శాలివాహన, ప్రభుకుమార్, సురేంద్ర, అశోక్, మాదాసు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15లోపు పంట సాగు చేసిన రైతులు ఈకేవైసీ చేయించుకోండి

**రామాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



2023 రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తమ పంటలను ఈనెల 15వ తేదీలోపు ఆర్‌బీకేల్లో పంట నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగమణి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పంట సాగు చేసిన రైతులు పంట నమోదుతో పాటు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు. రబీ సీజన్‌లో వేరుశనగ, వరి, నువ్వులు, ఉలవ, పొద్దుతిరుగుడు, అలసంత, అనప, కూరగాయలు సాగు చేసిన పంటలకు 75% ఈకేవైసీ నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన రైతులు కూడా తప్పకుండా 15 లోపు ఈకేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి



**దువ్వూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలని ఉన్నత స్థానానికి చేరుకోవాలని మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాచనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో ట్రస్ట్ ఫర్ కమ్యూనిటీ ఇనిషేటివ్ సంస్థ తరుపున, అలాగే పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సి.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో రూరల్ సీఐ మాట్లాడుతూ పల్లె వాతావరణంలో మంచి ప్రభుత్వ హైస్కూలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో విజ్ఞాన అభివృద్ధి పెంపొందించేందుకు గాను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివి మంచి పేరు తేవాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ గురుమూర్తిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐని, ఎస్సైని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్‌ను సన్మానించారు.

## మదనపల్లె ఆర్డీఓగా హరిప్రసాద్

**మదనపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**



మదనపల్లె ఆర్డీఓగా హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఆర్డీఓగా ఉన్న ఎంఎస్.మురళి ఎన్నికల నేపథ్యంలో బదిలీ చేయడం జరిగింది. కొత్తగా కర్నూల్ నుంచి హరిప్రసాద్‌ను ఇక్కడి ఆర్డీఓగా నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ముఖ్యంగా స్పందనాలో ప్రజలు విన్నవించే సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. త్వరలో డివిజన్ అంతా పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనకు రెవెన్యూ సిబ్బంది సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న టీడీపీ, జనసేన

**– జగన్‌పై నిందలు వేస్తున్న బాబు**

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః**



అధికారం చేపట్టాలనే లక్ష్యంతోనే టీడీపీ, జనసేనలు ఒకటై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై లేనిపోని నిందలు వేస్తున్నారని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపల్ పరిధిలోని ఉలిమెళ్లలో సోమవారం ఉదయం వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, జేసీఎస్‌ల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏమేమి హామీలిచ్చారో అన్ని హామీలను 100శాతం అందించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అలాగే ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. ఉలిమెళలో ఉన్న ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందిన పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, జేసీఎస్ ఇన్‌ఛార్జిలు చంద్రమౌలి, కిషోర్, కౌన్సిలరు కోడిరమణ, నూర్‌బాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఒతూరు రసూల్, నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీరామరెడ్డి, ఉలిమెళ్ల నాయకులు సిద్దయ్య, నాగరాజు, సంపత్, రాజేష్, రవి, సుభాష్, కాలనీ రవి, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచముఖ వ్యూహం.. ఆరు సూత్రాలతో ఎన్నికలకు సిద్ధం

**వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః**



పంచముఖ వ్యూహం, ఆరు సూత్రాల కార్యక్రమంతో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చెప్పడం, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చెప్పడం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన అభివృది, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించడం, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందో చెప్పడం, పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరచడం అనే పంచముఖ వ్యూహాలతో, ఎన్నికలను ఎదుర్కొంటుందని వివరించారు.

## బియ్యం దుకాణంలో చోరీ

**బీగం గడిని పగులకొట్టి రూ.2,40,000లు చోరీ**

**కేసు నమోదు చేసిన సీఐ యుగంధర్**





**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్డు ఎన్‌జీవో కాలనీ ఎదురుగా ఉన్నటువంటి పీసీఎంబీ, బియ్యం షాపులో చోరీ జరిగినట్లు షాపు యజమాని పఠాన్ మౌలాలి చేసిన ఫిర్యాదు మేరకు సీఐ యుగంధర్ సోమవారం కేసు నమోదు చేశారు. వివరాలలోకెళితే సిద్దవటం రోడ్డులో పఠాన్ మౌలాలి బియ్యం దుకాణం నిర్వహిస్తుండేవారు రోజూ మాదిరే మౌలాలి ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసి ఇంటికెళ్లారు. తదుపరి సోమవారం షాపును తెరవడానికి వచ్చి అక్కడి దృశ్యాన్ని చూసి అవాక్కయాడు. తన షాపులో చోరీ జరిగినట్లు గుర్తించి లోపలికి వెళ్లి చూడగా తాను ముందు రోజు వడ్ల యజమానులకు ఇచ్చేందుకు అలమరాలో దాచి ఉంచిన రూ.2,40,000/-లు నగదు అపహరణకు గురయ్యాయని గుర్తించాడు. దీంతో పాటు షాపులో అమర్చి ఉన్న సీసీ కెమెరాల బాక్స్‌ను సైతం తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం సీఐ యుగంధర్ సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిసరాలను పరిశీలించారు. విషయం తెలుసుకున్న మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ బాష, షేక్ ఉమర్, నూరుల్లాలు దుకాణం వద్దకు చేరుకుని సంఘటనా తీరును మౌలాలిని అడిగి తెలుసుకున్నారు.

## మదుళ్లపల్లె ప్రసన్నకుమార్ మృతి బాధాకరం

**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**



బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో నివాసం యుండే మదుళ్లపల్లె ప్రసన్నకుమార్(60) మృతి బాధాకరమని మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట కేవి.సుబ్బారావు, సెక్రటరీ సి.వి.సుబ్బారెడ్డి, ట్రెజరర్ మాలేపాటి సుధాకర్‌లతో పాటు సీనియర్ న్యాయవాది పీవీఎన్. ప్రసాద్, మున్సిపల్ వైస్ ఐర్మన్ సాయిక్రిష్ణ, కనమర్లపూటి ప్రసాద్, ఎస్‌వి.సుబ్బారావు, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, బోయనకుంట్ల ఖాజావల్లితో పాటు పలువురు పాల్గొన్నారు. ప్రసన్న కుమార్ గత 35 సంవత్సరాలుగా మెడికల్‌స్టోర్ నిర్వహిస్తూ ప్రజలందరికీ సుపరిచితులుగా ఉండేవారు. అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు కలరు. మంచి తనానికి మారుపేరుగా ఉంటూ పట్టణ ప్రజల మన్ననలు పొందిన వారి మృతి పలువురిని కలవరపాటుకు గురిచేసింది. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**– జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**



బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెబుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించడం అత్యంత కీలకం. రీ ఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి, పెండింగ్ ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. మరో రెండు మూడు వారాలు మాత్రమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికల కోడ్ రావచ్చునని, ప్రజల సమస్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి బాధ్యతగా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రెవెన్యూ డివిజన్, మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్, మండల అధికారులను ఆదేశించారు. అనంతరం పెనగలూరు, పీలేరు, రాయచోటి ప్రాంతాలకు చెందిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానవునికి యోగ సంజీవని లాంటిది

**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**



ప్రస్తుత మానవ సమాజంలో ఒడిదుడుకులు ఒత్తిళ్లకుత యోగ సంజీవనిలా పని చేస్తుందని వాస్తురత్న డాక్టర్ కరణం శ్రీనివాసరావు అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థినీ, విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, సమస్యల పరిష్కారానికి కావాల్సిన సమయస్ఫూర్తి మానసిక ఆందోళనలు వంటి అంశాలపై శాస్త్రీయతతో కూడిన సాధనాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి రుణాత్మక, ధనాత్మక శక్తిస్థాయిలు ఉంటాయని, కొన్ని సాధనాల ద్వారా ధనాత్మక శక్తి స్థాయిలను పెంపొందించుకొని తద్వారా సమస్యలను అధిగమించి గమ్యాలను చేరుకోవచ్చునని సూచించారు. సూర్య నమస్కారం, యోగా వంటి సాధనాలతో ఒత్తిడి జయించి ఆరోగ్యాలను వృద్ధి చూసుకోవచ్చని తెలియజేశారు. అనంతరం కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి అతిధిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒగా వెంకటరంగారావు బాధ్యతలు

**చిట్వేలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**



చిట్వేలి మండల అభివృద్ధి అధికారిగా వెంకటరంగారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి వచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యం, పారిశుధ్యం అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడంలో అధికారులు అలసత్వంగా ఉండరాదన్నారు. గ్రామ అభివృద్ధిలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మొదటగా పలు వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను పూర్తిస్థాయిలో నివారించడంలో సర్పంచులతో కలిసి కార్యదర్శులు పని చేయాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని ఎంపిడిఒ కోరారు. చిట్వేలి మండలాన్ని అన్నింట ముందు నిలిపే దిశగా బాధ్యతలు నిర్వహిస్తానని ఎంపిడిఒ వెంకటరంగారావు తెలిపారు.కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఎఒ మోహన్, ఇఒపిఆర్‌డి శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, జూనియర్ అసిస్టెంట్ మురళిలు పాల్గొన్నారు.

## మిట్టా కరుణాకర్‌కు ఘన సన్మానం



**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరాయంగా వైశ్యులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నటువంటి ఆర్యవైశ్య మహాసభ జనరల్ సె క్రటరీ మిట్టాకరుణాకర్ సేవలు అభినందనీయమని మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య జిల్లా సంఘం పబ్లిక్ అండ మీడియా సెల్ ఛైర్మన్ రమణ, పబ్బతి సత్యనారాయణ అన్నారు. సోమవారం బద్వేలు పట్టణానికి విచ్చేసిన ఆర్యవైశ్య స్టేట్ మహాసభ మాజీ కోశాధికారి కరుణాకర్‌ను, సీనియర్ న్యాయవాది పీవీఎన్, ప్రసాద్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నెల 4న పులివెందుల పట్టణంలో జరిగిన జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటిలో బద్వేలు పట్టణంలోని 18 మందికి అవకాశం కల్పించిన కరుణాకర్, అధ్యక్షులు కొత్తా రవికుమార్, సెక్రటరీ మిట్టా శ్రీహరి, ట్రెజరర్ కాంబోజీ గంగాధర్, సీనియర్ న్యాయవాది పీవీఎన్, ప్రసాద్, కేవి.సుబ్బారావు, సాయిక్రిష్ణతో పాటు పలువురు పదవులు అలంకరించిన వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వీరివెంట పత్తి సాయి పాల్గొన్నారు. అనంతరం మిట్టా కరుణాకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పట్ల పరిష్కరించేందుకు కృషిచేస్తామని , మరియు పులివెందుల సభకు విచ్చేసిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మట్టిరోడ్లు మాయం - సిమెంట్ రోడ్లు ఖాయం

**ఉపసర్పంచ్ తోట శివసాయి**

**రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో వైసిపి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో మట్టిరోడ్లను మాయం చేసి సిమెంట్ రోడ్లను కల్పిస్తున్నామని ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. సోమవారం రామ్‌నగర్‌లో పూర్తిస్థాయిలో ఘనంగా సిమెంట్‌రోడ్డును గ్రామస్థుల కోరిక మేరకు నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మట్టిరోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేసి జగనన్న ప్రభుత్వానికి నాంది పలికేవిధంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. పట్టణంలోని అన్ని వీధుల్లో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసి జగనన్న ప్రభుత్వానికి నాంది పలికేవిధంగా నిరంతరం శ్రమిస్తున్నామని తోట శివసాయి పేర్కొన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో అడిగిన ప్రతిచోట సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసి పరిశుభ్రతకు మారుపేరుగా స్వచ్ఛభారత్ దిశగా రైల్వేకోడూరు పట్టణాన్ని సొంత నిధులతో కూడా ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజాశ్రేయస్సే వైసిపి ప్రభుత్వ శ్రేయస్సు అని తోట శివసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వీధికి చెందిన కాలువ రవీంద్ర, అబ్దుల్ రవూఫ్, ఇఒ ప్రసాద్‌తో పాటు వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ డీలర్ మాకొద్దు మహాప్రభో!

**రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లె గ్రామ పంచాయతికి చెందిన డీలర్ పూర్తిస్థాయిలో వినియోగదారులకు సంబంధిత సరకుల రవాణా ఇవ్వడంలో పూర్తిస్థాయిలో జాప్యం చేస్తున్నారని గ్రామానికి చెందిన ప్రముఖులు, రైల్వేకోడూరు డిప్యూటీ తహశిల్దారు అమరేశ్వరిలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దీనిపై సంబంధిత విఆర్‌ఒను విచారణ చేసి గ్రామస్థులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని డిటి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాజశేఖర్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ప్రణాళికలను రూపొందించాలి

**– శాఖల వారీగా వార్షిక లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**రాయచోటి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :**



జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటి నుంచి సంసిద్ధతకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి ఆర్డీఓలు, ఈఆర్‌ఓలు, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, మెడికల్, ఐసిడిఎస్, డ్వామా, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో 2024 తుది ఓటరు జాబితాకు సంబంధించి సమస్యల పరిష్కారం, మూడవ దశ రీసర్వే ప్రగతి, జగనన్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళా శిక్షు సంక్షేమం, ఉపాధి ఎన్నికల కల్పన, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారార సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకుత బదిలీపై జిల్లాకు నూతనంగా వచ్చిన అధికారులు, సిబ్బంది అందరూ దాదాపు విధుల్లో చేరడం జరిగిందని, నిర్వహించాల్సిన విధులపై వారందరూ పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. శిక్షణలో ఆయా అంశాలను శ్రద్ధగా వినండి, ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను అడిగి సందేశాన్ని నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలన్నారు. తాజాగా ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు నోడల్ అధికారులు, ఎన్నికల విధుల్లో పాల్గొనేవారు ప్రతి అధికారి క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలనిత సూచించారు. ఇంకా జిల్లాలో 7వేల ఫారంలఉ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పోలింగ్ కేంద్రం వారీగా బిఎల్‌ఓలతో తనిఖీ చేసి తగిన నివేధికలు పొందు పరిష్కరించాలని, ఈఆర్‌ఓలను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న మూడవ దశ రీ సర్వే 13వ నోటిఫికేషన్, ఫైనల్ ఆర్‌ఓఆర్, సర్వే రాళ్లను పాతడం తదితరాల ప్రగతిపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. అలాగే జిల్లాలో 68 వేల జగనన్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ చేయాల్సి వుందని, వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిని తప్పనిసరిగా కల్పించాలన్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీసిలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఓ సత్యనారాయణరావు, ఎస్డిసి శ్రీలేఖ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు వితరణ

**బ్రహ్మంగారిమఠం ,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని కేశాపురం సమీపంలో గల యానాది కాలనీలో నిరుపేదలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్ల వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత పరిజ్ఞానం పెరుగుతున్న నేటి యుగంలో నాగరికతవైపు పయమినించాలని, కాలాగుణంగా జీవితంలో మార్పును ఆహ్వానించాలన్నారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేటపుడు తమ సమస్యలు ఎవరు పరిష్కరిస్తారో వారికే ఓటు వేయాలని, డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకోరాదని, తమ ఓటు హక్కు ద్వారా నాయకులను, అధికారులను సమస్యలు తీర్చేలా ఎన్నుకోవాలన్నారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పిల్లలను తప్పక పాఠశాలకు పంపాలని మన ఇంటి చుట్టూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరుపేదలు, నిస్సహాయులకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అయిన ముత్తుముల రామతులసి , జయరాం, హరి పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి తహసీల్దారుగా చంద్రశేఖర్ వర్మ

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి తహసీల్దారుగా సోమవారం చంద్రశేఖర్ వర్మ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు జిల్లా నుంచి బదిలీపై పెండ్లిమర్రికి తహసీల్దారుగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలు వస్తే తమను సంప్రదించాలని తెలిపారు.

## ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ఆహార సంరక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్రైడేపై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె వెంకటేశ్వర బేకరీలో విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఫుడ్ ప్రాసెసింగ్ సభ్యురాలు వీర పద్మజ అవగాహన ఏఎండీ రెస్టారెంట్లో ఆంధ్ర భోజనం తయారీ, కాంటిమెంటల్, తందూరి, బిర్యానీ వంటి తయారీలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలు మంచి అవకాశాలు కల్పిస్తాయని ఒకేషనల్ ప్రొఫెసర్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షర్మిల, ఇంద్రజ, రాధ, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.